RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...




కంగువలో విలన్ పాత్ర పోస్టర్ విడుదల

4లో

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

KKR NEWS

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, ఆదివారం 28-1 -2024 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 128 | పేజీలు : 4 | వెల : 5-00

## మేడారం జాతర పోస్టర్ ఆవిష్కరణ

మేడారం దర్శించుకుంటానన్న సిఎం రేవంత్



వివరాలు 2లో

## కాంగ్రెస్ అబద్దాలతో అధికారం కోల్పోయాం

కొంపముంచిన యూ ట్యూబ్ ఛానళ్ల ప్రచారం

బిఆర్ఎస్ కృతజ్ఞతా సభలో హరీష్ రావు వలపోత



మిగతా 2లో

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఇద్దరు ఎమ్మెల్సీలు



వివరాలు 2లో

# బిజెపిని ఓడించే సత్తా

## బిఆర్ఎస్‌కు మాత్రమే ఉంది

అసెంబ్లీలో ముగ్గురు ఎంపిలు, ఇద్దరు ఎమ్మెల్యేలను ఓడించాం

కాంగ్రెస్ జోడో..అంటుంటూ..నేతలు ఛోడో అంటున్నారు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,జనవరి27 జర్నలిస్ట్ వార్త

బిజెపిని ఓడించే సత్తా కేవలం బిఆర్ఎస్‌కు మాత్రమే ఉందని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు ఎంపిలను, ఇద్దరు ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ అభ్యర్థులు మాత్రమే ఓడించారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలంటే బిఆర్ఎస్‌కు మాత్రమే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిజెపిని ఓడించే సత్తా లేదన్నారు. జీహెచ్ఎంసీ ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుందని.. కానీ హైదరాబాద్ బయట స్వల్ప ఓట్ల తేడాతో సీట్లు తగ్గాయని.. 14 సీట్లలో స్వల్ప తేడాతో కోల్పోయామని కేటీఆర్ అన్నారు. శనివారం యూసుఫ్‌గూడాలో నిర్వహించిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్‌ను బద్నామ్ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ గొంతు పిసుకుతా అని రేవంత్ మాట్లాడారని.. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినందుకు కేసీఆర్ గొంతు పిసుకుతారా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ భారత్ జోడో అంటుంటే ఆయన పార్టనర్స్ అంతా రాహుల్ చోడో అంటున్నారని ఎద్దేవా చేశారు. మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, నితీష్ కుమార్ అందరూ కాంగ్రెస్‌ను వదిలేస్తున్నారన్నారు. బీజేపీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదన్నారు. బీజేపీని ఎదుర్కొనే సత్తా కేసీఆర్, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ లాంటి నాయకులకే ఉందన్నారు.

- మిగతా 2లో పేజిలో

# కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం



- ఎన్నికల హామీల అమలు దిశగా అడుగులు
- లోక్‌సభ నియోజకవర్గం కేంద్రంగా బిసి స్టడీ సర్కిల్
- సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానల ద్వారా నిధులు
- హాస్టళ్లకు సొంతభవనాలు నిర్మించేలా చర్యలు
- బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలపై సమీక్షలో సిఎం రేవంత్



హైదరాబాద్,జనవరి27 జర్నలిస్ట్ వార్త

ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు నగదుతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహించిన సీఎం.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించేందుకు స్థలాలు గుర్తించి, అంచనాలు తయారు చేయాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు

- మిగతా 2లో పేజిలో

# వైసిపి కోసం తన రక్తం ధారపోసా

## మరోమారు విరుచుకు పడ్డ వైఎస్ షర్మిల



- వైసిపిని భుజస్కంధాలపై మోసాను
- ఇప్పుడేమో వారు తనపై ముప్పేట దాడి
- బిజెపికి తొత్తులగా వైసీపీ, టీడీపీ, జనసేన
- ఎపి ప్రజల కోసమే కాంగ్రెస్‌లో చేరా
- గుండ్లకమ్మను నిండా ముంచారు
- సంక్రాంతి డ్యాన్సుల్లో మంత్రి బిజీ

ఒంగోలు,జనవరి27జర్నలిస్ట్ వార్త

యువత కోసమే రాజశేఖరరెడ్డి బిడ్డ ఏపీ రాజకీయాల్లోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీకి తొత్తులుగా మారాయన్నారు. తనకు ఏపీ పుట్టినిల్లు అయితే... తెలంగాణ

# అప్లికేషన్లలో తప్పులున్నాయని నగదు డిమాండ్

- హెచ్ఎండీఏ, రెరాలోనూ శివబాలకృష్ణ అక్రమాలు
- 50 ప్రాపర్టీస్ పత్రాలు స్వాధీనం చేసుకున్న ఆఫీసర్లు
- లంచంగా లక్షల రూపాయల విలువైన కానుకలు
- 45 పేజీల రిమాండ్ రిపోర్ట్ ను కోర్టుకు సమర్పించిన ఏసీబీ

మిగతా 2లో

హైదరాబాద్,జనవరి27 జర్నలిస్ట్ వార్త

ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అరెస్టయిన రెరా కార్యదర్శి, హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ అక్రమాల గుట్టును ఏసీబీ రట్టు చేస్తోంది. ఇందుకు సంబంధించిన 45 పేజీల రిమాండ్ రిపోర్ట్ ను ఏసీబీ కోర్టుకు అందించింది. అప్లికేషన్లలో తప్పులున్నాయని





2లో

## త్వరలో తెలంగాణలో కులగణన

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్ణయం

అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు

ఆదివారం
28 జనవరి 2024
జర్నలిస్ట్ వార్త

# వైసిపి కోసం తన రక్తం ధారపోసా

మెట్టినిల్లు అని పేర్కొన్నారు. ప్రజలకి న్యాయం జరగాలనే ఏపీ రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. వైసీపీకి తన రక్తం ధారపోశానని షర్మిల తెలిపారు. ఇప్పుడు వైసీపీ తనపై ముప్పేట దాడి చేస్తోందన్నారు. వైసీపీ కోసం తన కుటుంబాన్ని కూడా పక్కన పెట్టి మూడు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశానన్నారు. వైసీపీని తన భుజస్కంధాలపై మోశానని తెలిపారు. వైఎస్ఆర్ బిడ్డ ఎవరికీ భయపడదన్నారు.నేను యుద్ధానికి రెడీ... మీరు రెఢీనా..? వైఎస్ఆర్ పార్టీలో.. వై అంటే వైవీ సుబ్బారెడ్డి.. ఎస్ అంటే సాయిరెడ్డి.. ఆర్ అంటే సజ్జల రామకృష్ణారెడ్డి. వైఎస్ఆర్ పాలనకి.. జగన్ పాలనకీ..
నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు. ఒక్క సంవత్సరమైనా జాబ్ క్యాలెండర్ వచ్చిందా..? ఎన్నికల సమయంలో జాబ్ నోటిఫికేషన్ ఇస్తున్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతారు? 70 వేల విలువైన గంగవరం పోర్టు 600 కోట్లకి అమ్మేశాడు. మళ్ళీ ప్రభుత్వం చేతికి గంగవరం పోర్టు రాదు. ఒక్కొక్క కాంగ్రెస్ కార్యకర్త... ఒక్కొక్క సైన్యంగా మారాలి. ఒక ఎంపీ.. ఒక ఎమ్మెల్యే కూడా లేకుండా ఏపీ బీజేపీ వశం అయిపోయింది. జగనన్న బీజేపీ కి బానిసగా మారాడు. ఏపీని కూడా బీజేపీకి బానిసగా మారుస్తున్నాడు. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే రాహుల్ గాంధీ మొదటి సంతకం ఏపీకి ప్రత్యేక హోదా పైనే అని షర్మిల పేర్కొన్నారు.
గుండ్లకమ్మ ప్రాజెక్టును ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్‌కు సంబంధించి వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంపట్ల షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైఎస్ఆర్ రూ.750 కోట్లు ఖర్చు పెట్టి గుండ్లకమ్మ ప్రాజెక్టు కడితే మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి కోటి రూపాయలు కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జలయజ్ఞంలో భాగంగా వైఎస్ఆర్ గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్మించారన్నారు. లక్ష ఎకరాలకు సాగు నీటితో పాటు 12 మండలాలకు తాగు నీరు ఇచ్చే ప్రాజెక్టు గుండ్లకమ్మ అని అన్నారు. 16 నెలల క్రితం ఒక గేటు, మూడు నెలల క్రితం మరో గేటు కొట్టుకుపోయిందని.. మెయింటెనెన్స్ లేక ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయన్నారు. ఐదు సంవత్సరాల నుండి ప్రాజెక్టు మెయింటెనెన్స్ చేస్తే గేట్లు కొట్టుపోయేవి కాదని చెప్పుకొచ్చారు. వైఎస్ఆర్ రూ.750 కోట్లు ఖర్చు పెట్టి గుండ్లకమ్మ ప్రాజెక్టు కడితే మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి కోటి రూపాయలు కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. ప్రాజెక్టు మెయింటెనెన్స్ చెయ్యని తమరు.. వైఎస్ఆర్ వారసులు ఎలా అవుతారు జగనన్న అని ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖ మంత్రి సంక్రాంతి డ్యాన్సులు చేశారు తప్ప... ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదన్నారు. ఈపాపం వైసీపీ నాయకులది కాదా అని నిలదీశారు. కొట్టుకుపోయిన గేటు పైకి తేలుతూ కనిపిస్తుందంటే వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకి తట్ట మట్టి కూడా వైసీపీ వెయ్యలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో వస్తేనే ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ వస్తాయని షర్మిల పేర్కొన్నారు. వరద ప్రవాహానికి ఏడాది క్రితం ప్రాజెక్టు 6వ నంబర్ గేటు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. అయితే ఏడాది గడిచినప్పటికీ గేటు ఏర్పాటు చేయడంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. తాజాగా రెండు నెలలు క్రితం మూడో నెంబర్ గేట్ సైతం కొట్టుకు పోయింది. రెండు టీఎంసీల నీళ్లు వృధాగా సముద్రంలోకి వెళ్లాయి. గుండ్లకమ్మ ప్రాజెక్టు ఖాళీ కావడంతో నీళ్ళు లేక ఆయకట్టు రైతులు, ప్రజలు. ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుకి కొత్త గేట్లు ఏర్పాటు చేయటంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ తీరుని నిరసిస్తూ వైఎస్ షర్మిల ప్రాజెక్టును సందర్శించారు. గత10 ఏళ్లలో టిడిపి అధినేత చంద్రబాబు, ముఖ్యమంత్రి జగన్ లు రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ప్రాజెక్టు గేట్లు కొట్టుకు పోతుంటే సంబంధిత శాఖ మంత్రి మాత్రం సంక్రాంతి డ్యాన్సులు చేస్తున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.రూ.-750 కోట్లతో- గుండ్లకమ్మ ప్రాజెక్టును వైఎస్ఆర్ కట్టించి.. లక్ష ఎకరాలకు సాగునీరు అందించారని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 12 మండలాల ప్రజలకు, ఒంగోల్ పట్టణానికి త్రాగునీరు అందుతుందన్నారు. అలాంటి ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ౖ÷ర్ అయ్యారు. నిర్వహణ విషయంలో గత ప్రభుత్వం, ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నిర్వహణ లేకనే గేట్లు కొట్టుకుపోయాయి అధికారులు చెప్పారని.. మరమత్తులు చేయాల్సింది పోయి ప్రాజెక్టు నిర్వహణలో లోపాల చెబుతున్నారని సీరియస్ అయ్యారు. అప్పుడు.. టీడీపీ జలయజ్ఞం దోపిడీ అని అర్థంలేని ఆరోపణలు చేసిందన్నారు. ఇళ్లు కట్టుకున్నా.. దానికి నిర్వహణ అవసరమని.. పట్టించుకోకుండా ఉంటే ఏదైనా తుప్పు పడుతుందన్నారు. ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం గేట్లు కొట్టుకు పోతుంటే డ్యాన్సులు చేస్తుందని విమర్శించారు

## అప్లికేషన్లలో తప్పులున్నాయని
# నగదు డిమాండ్

పేర్కొంటూ భారీ ఎత్తున ముడుపులు తీసుకున్నారని ఏసీబీ పేర్కొంది. లంచంగా విల్లాలు, ప్లాట్లను తీసుకున్నట్టు తెలిపింది. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో శివ బాలకృష్ణ ప్రస్తుతం చంచల్ గూడ జైలులో ఉన్నారు. శివ బాలకృష్ణ విచారణకు ఏమాత్రం సహకరించలేదని ఏసీబీ పేర్కొంది. 1994లో గ్రూప్1 క్యాడర్‌లో సర్వీస్‌లోకి వచ్చిన శివబాలకృష్ణ.. అనంతపురం, గుంటూరు, వైజాగ్, జీహెచ్ఎంసీ, మున్సిపల్ శాఖల్లో కీలక పదవులు చేపట్టారు. 2021 నుంచి 2023 వరకు హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా బాలకృష్ణ విధులు నిర్వహించారు. ఆ సమయం ఆయనకు బాగా కలిసొచ్చింది. భారీగా అక్రమార్జనకు పాల్పడ్డారు. బాలకృష్ణ ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ, రెరాలో భారీగా అక్రమాలు జరిగాయని ఏసీబీ తెలిపింది. 50 ప్రాపర్టీస్ కు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నామని పేర్కొంది. 4.9 కోట్లు స్థిరాస్తులు, 8.2 కోట్ల చరాస్థులున్నట్టు తెలిపింది. పుప్పాలగూడ ఆదిత్య ఫోర్ట్ వ్యూలో విల్లా హౌజ్, సోమాజిగూడ లెజెండ్ తులిప్స్‌లో ప్లాట్, శేరిలింగంపల్లిలో అధితలో ప్లాట్, మల్కాజిగిరి, చేవెళ్లలో ప్లాట్స్ ఉన్నట్టు నిర్ధారించామని చెప్పింది. నాగర్ కర్నూల్‌లో 12.13 ఎకరాల జాగా, చేవెళ్ల, అబ్దుల్లాపూర్, భువనగిరి, యాదాద్రి, జనగాం, సిద్దిపేట, గజ్వేల్, భూములు, ప్లాట్స్ ఉన్నాయని చెప్పింది. 99లక్షల నగదు, నాలుగు కార్లు, గోల్డ్ , సిల్వర్, వాచ్‌లు, ఫోన్స్, గృహోపకరణాలున్నాయని తెలిపింది. రొలెక్స్, రాడో, ఫాసిల్, టిసాట్ బ్రాండెడ్ కంపెనీలకు చెందిన 120 రిస్ట్ వాచీలు స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ 32 లక్షలు ఉంటుందని చెప్పింది.


# కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం



(మొదటి పేజి (తరువాయి)

తులంబంగారం ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఈ క్రమంలో అంచనాలు రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రూ. లక్షతో పాటు తులం బంగారం ఇచ్చేలా ప్రణాళికను అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ నిర్వహణకు అవసరమైన పూర్తి బడ్జెట్‌ను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. అంచనా వ్యయం ఆధారంగా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులువిడుదల చేద్దామని తెలిపారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని సీఎం ఆదేశించారు. అవసరమైన చోట సొంత భవనాలు నిర్మించేందుకు భూమిని గుర్తించాలన్నారు. సొంత భవనాలు నిర్మించేందుకు అంచనా వ్యయాన్ని రూపొందించాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల్లో నగదుతో పాటు తులం బంగారం అందించేందుకు అంచనా బడ్జెట్‌ను రూపొందించాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం ఒక యూనిట్‌గా బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు అంశంపై పూర్తి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు పొన్నం ప్రభాకర్ , సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఇద్దరు ఎమ్మెల్సీలు



హైదరాబాద్,జనవరి27 గవర్నర్ కోటాలో నియితులైన ఇద్దరు ఎమ్మెల్సీలు కోదండరామ్, అమిర్ అలీఖాన్‌ను శనివారం సచివాలయంలో సిఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిద్దరినితెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అమోదించారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపకుడు, ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నియమించారు. వీరిద్దర్ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరామ్, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ రెండు ఎమ్మెల్సీ పోస్టులు ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్నాయి. బీఆర్ఎస్ మొదట వీటి భర్తీ కోసం దాసోజు శ్రవణ్, కె.సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించింది. ఈ÷లును గవర్నర్‌కు పంపించగా ఆమె తిరస్కరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వీరిద్దరు శనివరాం సిఎంను కలసి అభినందించారు.

# కాంగ్రెస్ అబద్దాలతో అధికారం కోల్పోయాం

సిద్దిపేట,జనవరి27):అబద్దాల ప్రచారంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. 1.8శాతం ఓట్లతో అధికారం కోల్పోయామని చెప్పారు. దళిత, బీసీ బంధుతో ఓట్లు తగ్గాయన్నారు. యూట్యూబ్ చానెళ్లు కూడా సగం మన కొంప ముంచాయన్నారు. శనివారం నాడు సిద్దిపేట కొండా మల్లయ్య గా÷-డర్గ÷న్‌లో బీఆర్ఎస్ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... ప్రజల తీర్పు శిరసావహించాలని.. నాడు పది సీట్లు వచ్చినా తాము వెనకడుగు వేయలేదని చెప్పారు.కాంగ్రెస్ తీరు అనాడు ప్రచారంలో.. అబద్దాలు, నేడు పాలనలో అసహనం పెరిగిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రకటించిన ఏ హామీను నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. రూ. 2 లక్షల రుణమాఫీ, వడ్లకు 5 వేల బోనస్, 4 వేల రూపాయల పింఛన్, కరెంట్ బిల్లుల మాఫీ వంటి హామీలు అమలు చేశారా ? అని ప్రశ్నించారు.అధికారంలో ఉన్నవాళ్లకు ఓపిక ఉండాలని.. ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని హరీశ్ రావు నిలదీశారు. బీఆర్ఎస్‌కు ఉద్యమాలు, దాడులు, బెదిరింపులు కొత్తకాదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎలా ఎగ్గొట్టాలనే ఆలోచిస్తోందని.. అందుకే అప్పుల పేరుతో కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. ఫిబ్రవరి రెండో వారంలో పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని అంటున్నారని.. ఈ లోగా కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలు 1.50 కోట్ల మంది ఉన్నారని.. వారందరికీ వెంటనే 2,500 రూపాయలు ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరం కూడా నీరుపారడం లేదన్నారు.. మరి మొన్న మంత్రి కొండా సురేఖ రంగనాయకసాగర్ గేట్లు ఎందుకు వదిలారని ప్రశ్నించారు. రైతులకు 24 గంటలు కరెంట్ రావట్లేదని చెప్పారు. ఎరువుల కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది కాంగ్రెస్, బీజేపీలు కావని.. బీఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ స్థానాలను ఎక్కువగా గెలిస్తేనే... కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిలదీసేందుకు అవకాశం ఉంటుందని హరీశ్ రావు అన్నారు.

# త్వరలో తెలంగాణలో కులగణన

హైదరాబాద్,జనవరి27 త్వరలోనే తెలంగాణలో కుల గణన చేపడుతామని.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం ఈ నిర్ణయానికి కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం సచివాలయంలో బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ విభాగాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా ముఖ్యమంత్రి ఈ మేరకు అధికారుల్ని ఆదేశించారు. అలాగే.. రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని, వీటికి సొంత భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, యుద్ధ ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి సరిపడే స్థలాలను గుర్తించాలని చెప్పారు. ఒక్కో స్కూల్ నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి.. బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, వంట బిల్లులు మొదలైనవన్నీ పెండింగ్ లేకుండా చూడాలని.. గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లింపులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ స్కీమ్‌ను మరింత సమర్థంగా అమలు చేయాలన్నారు. ఇప్పుడున్న విద్యార్థుల కంటే ఎక్కువ మంది అర్హులైన వారికి మేలు జరిగేలా చూడాలన్నారు. విదేశాల్లో ఉన్న యూనివర్సిటీల ర్యాంకింగ్‌ల ఆధారంగా టాప్ యూనివర్సిటీలను గుర్తించి ఫ్రేమ్ వర్క్ తయారు చేయాలని చెప్పారు. వాటిలో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఈ స్కీమ్‌లో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ వేర్వేరు చోట్ల విడివిడిగా కాకుండా.. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హబ్ నిర్మించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని.. దీంతో స్కూళ్ల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ కూడా మరింత మెరుగ్గా చేసే వీలుంటుందని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదువు కోవటం ద్వారా.. వారిలో ప్రతిభా పాఠవాలతో పాటు పోటీతత్వం పెరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి కావాల్సిన స్థలాలను గుర్తించాలని.. ఒకవేళ నియోజకవర్గ కేంద్రంలో వీలు కాకపోతే, ప్రత్యామ్నాయంగా అదే సెగ్మెంట్లో మరో

## మేడారం జాతర పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్,జనవరి27
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం మహా జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం నాడు మేడారంలోని సమ్మక్క సారలమ్మ పోస్టర్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫిబ్రవరి 23న మేడారం జాతరకు వెళ్లి సమ్మక్క సారలమ్మను దర్శించుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి మేడారం పూజారుల సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు. ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి కి ఆహ్వానం అందింది. మేడారం ఆలయ పూజారుల సంఘం సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను సచివాలయంలో శనివారం అందజేసింది. వచ్చే నెలలో జరుగనున్న మేడారం జాతర ఏర్పాట్లు, సంబంధిత పనులపై దేవాదాయశాఖ అధికారులు సీఎం రేవంత్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రులు సీతక్క, పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ సమక్షంలో మేడారం జాతర పోస్టర్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

# బిజెపిని ఓడించే సత్తా బిఆర్ఎస్‌కు మాత్రమే ఉంది

(మొదటి పేజి తరువాయి)

మహాలక్ష్మి పథకం పెట్టి మహిళల మధ్య గొడవలు పెట్టారన్నారు. ఫ్రీ బస్సు మంచిదే కానీ బస్సుల సంఖ్య పెంచాలని హితవుపలికారు. ఆటో డ్రైవర్ల పొట్ట కూడా కొట్టారన్నారు. ఒక పథకం పెట్టినపుడు సరైన ప్రణాళిక ఉండాలని సూచించారు. రాష్టంలో కోటి 57 లక్షల మంది మహిళలకు రూ.2500 ప్రతినెలా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే కాంగ్రెస్ భయంలో ఉంటదన్నారు.కిషన్‌రెడ్డి అంబర్ పేటలో ఎమ్మెల్యేగా ఓడిపోయి సానుభూతితో ఎంపీగా గెలిచారన్నారు. ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయ్యాక ఒక్క బస్తీకైనా ఎమన్నా మంచి పని చేశారా అని నిలదీశారు. దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయడం తప్ప కిషన్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్నించారు. మోడీ ప్రియాయమైన ప్రధాని కాదని.. పిరమైన ప్రధాని అని జనాలు అంటున్నారన్నారు. భారత్ మొత్తంలో అట్టర్ ఎ÷-లాఫ్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటూ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీవి ఫెవికాల్ బంధమని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఇంటింటి సమగ్ర సర్వే చేశామని.. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుపైకి తీసుకువచ్చిందని రామారావు విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం తెలంగాణ భవన్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచామన్నారు. చాలా నియోజకవర్గాల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ నైజమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు బంగారు ప్లేటులో తెలంగాణను పెట్టి ఇచ్చామన్నారు. ఇండియా కూటమి నుంచి ఒక్కో పార్టీకి బయటకు వెళ్లిపోతుందన్నారు. బీజేపీని ఓడించాలంటే కాంగ్రెస్ సాధ్యం కాదన్నారు. కాంగ్రెస్‌ను భరించాలంటే తమ వల్ల కాదని నితీశ్‌కుమార్ అంటున్నారన్నారు. కూటమికి నితీశ్ కుమార్ కూడా బైబై చెప్పారని, బీజేపీని ఆపాలంటే ప్రాంతీయ పార్టీలతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కేసీఆర్ బొండిగ పిసికేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని బండి సంజయ్ అంటున్నాడని, రాష్టాన్ని అభివృద్ధి చేసినందుకా, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినందుకా? అంటూ నిలదీశారు. కాంగ్రెస్ నేతలు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారని, ఉచిత బస్సు పథకం రచ్చరచ్చ అయ్యిందన్నారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లు ఆగమైపోయారన్నారు. బిల్డప్ కోసం పథకాలు తెస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందన్నారు. రాష్ట్రంలో 51శాతంపైగా మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీది ఫెవికాల్ బంధమని విమర్శించారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాను పంపితే



తిరస్కరించిన గవర్నర్, కాంగ్రెస్ పంపగానే ఆమోదించిందన్నారు. రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను కలువగానే రెండు ఎమ్మెల్సీలను ఖరారు చేశారని ఆరోపించారు. కిషన్‌రెడ్డికి మరోసారి ఓటు అడిగే హక్కులేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోతే ప్రజలు బాధపడి సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించారని, కేంద్రమంత్రిగా ఒక్క పని చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రూపాయి నిధులు కూడా కిషన్ రెడ్డి కేటాయించలేదని విమర్శించారు. కేంద్రమంత్రిగా ఉండి ఎందుకు దండగ అన్నారు. కాంగ్రెస్ అలవిగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. మోదీ పాలనలో ధరల పెరుగుదల తప్ప మరేమీ లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనన్న కేటీఆర్. ఇద్దరూ కలిసి రాష్ట్రంలో డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. హామీలను అమలు చేయమంటే కాంగ్రెస్ నేతలకు కోపమొస్తుందని.. ఇందుకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు సరైన సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా కూటమిని గెలిపించాల్సిన ఉందని కేటీఆర్

# ఉక్రెయిన్ యుద్ధ ఖైదీల మృతి ఘటన..

### ఆ విమానాన్ని కూల్చివేయడం నేరం: పుతిన్



మాస్కో: తమ సైనిక రవాణా విమానాన్ని ఉక్రెయిన్‌బలగాలే కూల్చివేశాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. 'వారు పొరపాటున ఆ విమానాన్ని కూల్చివేశారా..?లేక ఉద్దేశపూర్వకంగా ఆ పని చేశారా..? అని నాకు తెలీదు. ఏదేమైనా వారి బలగాల చేతిలో ఆ విమానం కూలిపోయింది. జరిగింది మాత్రం ఓ నేరం' అని విమానం కూల్చివేత అనంతరం పుతిన్ మొదటిసారి టీవీ ప్రసంగంలో స్పందించారు. రష్యా సైనిక రవాణా విమానం ఒకటి ఉక్రెయిన్ సరిహద్దులో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 74 మంది దుర్మరణం చెందారు. మృతుల్లో 65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు, ఆరుగురు విమాన సిబ్బంది, ముగ్గురు సహాయకులు(ఎస్కార్ట్) ఉన్నారు. ఉక్రెయిన్ సమీపంలోని బెల్గోరాడ్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# ఇండియా కూటమి ఉంటుందా?

## అఖిలేశ్ కీలక ట్వీట్



లక్నో: లోక్‌సభ ఎన్నికల్లో అత్యంత కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమి మనుగడపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. యూపీలో బీజేపీకి ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న సమాజ్‌వాదీపార్టీ(ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ ఎక్స్(ట్విటర్)లో చేసిన ఒక పోస్టు ఇందుకు కారణమవుతోంది.'ఇండియా కూటమిలో భాగంగా ఎస్పీ, కాంగ్రెస్ మధ్య పొత్తుకు మంచి ప్రారంభం లభించింది. యూపీలో 11 బలమైన సీట్లను కాంగ్రెస్‌కు ఇస్తున్నాం' అని ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. అయితే ఈ పోస్టు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. నిజానికి కాంగ్రెస్ సమాజ్‌వాదీ పార్టీని యూపీలో అడిగింది 13 సీట్లు.దీనికి అఖిలేశ్ ఒప్పుకోవడం లేదని, కాంగ్రెస్‌కు కేవలం 11 సీట్లే ఆయన ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ 13 సీట్ల కోసం కాంగ్రెస్ పట్టుపడితే పొత్తు వ్యవహారంలో మొదటికే మోసం వస్తుందన్న ప్రచారం జరుగుతుండటం గమనార్హం.

అఖిలేశ్ పోస్టుపై యూపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ అవినాష్ పాండే స్పందించారు. 'సమాజ్‌వాదీ పార్టీతో సీట్ల పంపకంలో చర్చల్లో మంచి పురోగతి ఉంది. ఎస్పీ చీఫ్ అఖిలేశ్ పోస్టు తాను కూడా చూశానని అయితే ఆయన వ్యాఖ్యలపై మరింత సమాచారం ఏదీ లేదు'అని పాండే అన్నారు.

కాగా, బిహార్ లాంటి కీలక రాష్ట్రంలో జేడీయూ చీఫ్ నితీశ్‌కుమార్ ఇప్పటికే ఇండియా కూటమిని వీడుతున్నట్లు స్పష్టమైపోయింది. ఆయన బీజేపీతో మళ్లీ జతకట్టి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్నారు.ఇక పశ్చి?మ బెంగాల్‌లో మమతా బెనర్జీ కూడా కాంగ్రెస్‌తో లోక్‌సభ ఎన్నికల్లో పొత్తుపై ఎటూ తేల్చలేదు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల వరకు ఇండియా కూటమిలో ఎన్ని పెద్ద పార్టీలు మిగులుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# రెండ్రోజుల్లో టెట్ నోటిఫికేషన్

మార్గదర్శకాలు విడుదల




సాక్షి, అమరావతి: రాష్ట్రంలో బీఈడీ, డీఈడీ పూర్తిచేసిన అభ్యర్థులకు మరో శుభవార్త. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క ఏర్పాట్లు చేస్తూనే మరోవైపు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది.

ఈ మేరకు విద్యాశాఖ మార్గదర్శ కాలు జారీ చేసింది. కాగా, 2022, 2023 కాలంలో డీఈడీ, బీఈడీ పూర్తిచేసిన వారికి కూడా ఈ డీఎస్సీ నోటిఫికేషన్‌లో అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో టెట్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

నిజానికి.. రాష్ట్రంలో చివరిసారిగా 2022 ఆగస్టులో టెట్ నోటిఫికేషన్ జారీచేశారు. అప్పుడు 4.50 లక్షల మంది దరఖాస్తు చేసుకుని పరీక్ష రాస్తే దాదాపు 2 లక్షల మంది అర్హత సాధించారు. ఈసారి సుమారు 5 లక్షల మంది టెట్‌కు హాజరుకావొచ్చని విద్యాశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. టెట్ నిర్వహణకు అనుగుణంగా మార్గదర్శకాలను విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ.. ఒకట్రెండు రోజుల్లో పూర్తి వివరాలతో టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

'టెట్' నిబంధనల సడలింపు..

ఇక టెట్ నిర్వహణకు ఏర్పాట్లుచేస్తున్న పాఠశాల విద్యాశాఖ.. అభ్యర్థులకు మేలు చేసేలా నిబంధనలను సడలించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు టెట్ పేపర్–2ఏ రాసేందుకు డిగ్రీలో 50 శాతం మార్కులు తప్పనిసరన్న నిబంధన ఉండేది. దాన్ని సవరించి ఏపీ టెట్–2024 నోటిఫికేషన్‌కు ఆ మార్కులను 40 శాతానికి తగ్గించింది. ఇతర వర్గాలకు మాత్రం గ్రాడ్యుయేషన్‌లో 50 మార్కులు తప్పనిసరి చేసింది. దీనివల్ల ఎక్కువమంది అభ్యర్థులు టెట్ రాసేందుకు అవకాశముంటుంది. అలాగే..

ఒకటి నుంచి ఐదో తరగతి బోధనకు ఉద్దేశించిన టెట్ పేపర్–1 రాసే అభ్యర్థులు ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులు, ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో రెండేళ్ల డిప్లొమా లేదా 50 శాతం మార్కులతో ఇంటర్మీడియట్/సీనియర్ సెకండరీతో పాటు నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ డిగ్రీ ఉండాలి.

దీంతోపాటు కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్మీడియట్‌తో పాటు రెండేళ్ల డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ పూర్తిచేయాలి లేదా డిగ్రీ తర్వాత రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ చేసిన వారు టెట్ పేపర్–1 రాసేందుకు అర్హులుగా పేర్కొన్నారు.

అయితే.. ఎస్సీ ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ఐదు శాతం మార్కుల సడలింపునిచ్చినట్లు పాఠశాల విద్యాశాఖ పేర్కొంది.

# మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

## - జిల్లాస్థాయి టెస్ట్ కి ఎంపికైన పాఠశాలలు



పాలకుర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పాలకుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టుకు చెకుముకి మండల కన్వీనర్ చిక్కుడు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. టాలెంట్ టెస్ట్ పరీక్ష పత్రాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాలకుర్తి హెచ్ఎం. శోభరాణి, మండల నోడల్ ఆఫీసర్ పి. నర్సయ్య ఆవిష్కరించారు. టెస్ట్ అనంతరం విజేతలను ప్రకటించడానికి ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో కన్వీనర్ చిక్కుడు శ్రీను మాట్లాడుతూ ప్రకృతి సృష్టించిన అనేక సమస్యలకు పరిష్కరం ప్రకృతినే చూపిస్తుందన్నారు. వాటిని అన్వేషించాలన్నారు. అలా అన్వేషణల ఫలితమే సైన్సు అని, అందువల్లే పిల్లలు చిన్నప్పటి నుండే శాస్త్రీయ దృక్పథం ఏర్పచుకోవలన్నారు. అనంతరం కార్యక్రమ ముఖ్య అతిథి మండల ఎంఎన్ఓ పోతుగంటి నర్సయ్య మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక, చెకుముకి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆకర్షణీయమైన అభిరుచిని పెపొందిస్తూ శాస్త్రీయ వైకారులను అభివృద్ధి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ వేదిక పాలకుర్తి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల ఇష్టం పెరగాలంటే, ప్రయోగాలు వాటి ఫలితాల అధ్యయనం చేయడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ప్రతీ అంశాన్ని ప్రశ్నల ద్వారా నేర్చుకోవడం చేయాలన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ ఫిబ్రవరి 3న జరిగే జిల్లాస్థాయి టాలెంట్ టెస్టుకు

గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జెడ్పి హెచ్ ఎస్ గూడూరు (జే), ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియంలో ప్రగతి విద్యాలయం

గవర్నమెంట్ తెలుగు మీడియం, జెడ్పి హెచ్ ఎస్ వల్మీడి ఎంపిక చేయబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ ప్రెసిడెంట్ విరమల్ల బాబయ్య, జనరల్ సెక్రటరీ చిదురాల రమేష్, కో–కన్వీనర్ తోట వెంకటేశ్వర్లు, గైడ్ టీచర్లు కొండయ్య, అశోక్, యాకయ్య, కవిత, శ్రీనివాస్, మహేశ్, మజిద్, రజిత, రవికుమార్, నరసింహస్వామి, చారి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మెడల్ పొందడం మరిన్ని భాద్యతలు సూచన

## – పాలకుర్తి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్



పాలకుర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మెడల్ సాధించుకున్నారు. శనివారం వారు తెలిపిన వివరాల ప్రకారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తన విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించిన కారణంగా తనకు గుర్తింపు దక్కిందన్నారు. అందుకు నిదర్శనంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా చేతుల మీదుగా హనుమకొండ సీపీ కార్యాలయంలో మెడల్ అందుకున్నట్లు తెలిపారు. తనకు మెడల్ రావడంతో మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు.

# పోలీసులకు లభించిన అవార్డులు



మామునూర్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మామూనూర్ హెడ్ కానిస్టేబుల్ మొహమ్మద్ యూసుఫ్ గణతంత్ర దినోత్సవం రోజు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా పోలీస్ పతకం అవార్డు పొందారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ, ఉత్తమ ప్రతిభను కనబరిచిన ప్రతీ పోలీస్ అధికారులకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందనడానికి ఇదొక నిదర్శనం అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిభ కలిగిన పోలీసులకు అవార్డులు లభించాయన్నారు. వారి శ్రమను గుర్తించి కమిషనర్ చేతుల మీదుగా అవార్డులు పొందడం సంతోషకరమన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గద్దల మల్లయ్య, జలగం లచ్చయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం ఎస్ ఆర్ ఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. రెండు కుటుంబాల్లో ఒక్కొక్క కుటుంబానికి క్వింటా బియాం చొప్పున సహాయాన్ని అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లెంగుల యాదగిరి, బీరం వెంకటరెడ్డి, లేతకుల రంగారెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, చిర్ర మల్లయ్య, మైలారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చెడుపాక యాకయ్య, గాడిపెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయి

## - పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగానే బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 98 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మీ పథకం వరం లాంటిదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు పథకాలను అమలు చేసిందని అన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలను అమలు చేయబోతున్నామన్నారు. సర్పంచులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను సకాలంలో విడుదల చేస్తామన్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. గ్రామానికి అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సర్పంచులు రాజకీయాలలోకి వచ్చారని, సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పెండింగ్ బిల్లులను త్వరలోనే విడుదల చేస్తామని చెప్పారు. అనంతరం మండలంలోని రాగన్న గూడెం గ్రామంలో ఐమాక్స్ లైట్లు, క్రీడా ప్రాంగణం ప్రారంభించారు. అనంతరం రాగన్న గూడెం స్మశాన వాటికలో 3 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సృష్టిస్థితి లయకారకుడైన శివుని విగ్రహాన్ని దాత ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్ నాయక్, సర్పంచ్ లు గారె నర్సయ్య, సూదుల దేవేందర్, నల మాస సారయ్య, కుంచారపు హరినాథ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మాచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు సోమన్న

తొర్రూరు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తొర్రూరు మండలం అమ్మపురం గ్రామానికి చెందిన తీగల కృష్ణారెడ్డి తల్లి తీగల వెంకటలక్ష్మి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదగాని సోమన్న సంఘట స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట నకిరకంటి కొమరయ్య, మునుకుంట్ల నర్సయ్య, బొమ్మరబోయిన కుమార్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మేడారం జాతరపై మంత్రుల ప్రత్యేక దృష్టి



ములుగు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మేడారం జాతరపై తెలంగాణ రాష్ట్రానికి చెందిన వరంగల్ మంత్రులు (అనసూయ) సీతక్క, కొండా సురేఖ ప్రత్యేక దృష్టి సారిచారు. శనివారం జాతర ఏర్పాట్ల నిర్వహణపై సీతక్క పర్యవేక్షించారు. సరిగ్గా చెప్పాలంటే మేడారం మహా జాతరకు 25 రోజుల సమయం మాత్రమే ఉంది. జాతరకు నెల రోజుల సమయం ఉండగా, ఇప్పటి నుంచే అమ్మవార్ల దర్శనార్థమై భక్తులు బారులు తీరుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జాతర ఏర్పాట్లపై మరింత జోష్ పెంచింది. ఈ నెల 31వ తేదీ లోపు అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు కచ్చితమైన ఆదేశాలను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీ వరకు మేడారం మహాజాతర నిర్వహిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న ఈ జాతరను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి జాతరకు 6 రాష్ట్రాల నుండి కోటి 50 లక్షల మంది భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ జాతర నిర్వహణ బాధ్యతలు వారి భుజాలపై వేసుకున్నారు. ములుగు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క మేడారంలోనే తిష్ట వేశారు. అన్నీతానై జాతర అభివృద్ధి పనులను చక్కదిద్దుతున్నారు. గత జాతర అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తూ, తాను అమ్మవార్ల సేవలో తరిస్తున్నారు.

# సంపాదకీయం

## ఎంపిల పోరాటానికి ఇదే చివరి అవకాశం !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి జరుగబోతున్నాయి. ఇంతకాలం విభజన సమస్యల మిన్నకున్న తెలుగు ఎంపిలు ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదు. ఖచ్చితంగా కేంద్రాన్ని నిలదీయాల్సిందే. అవసరమైతే ఉమ్మడిగా ముందుకు కదలాలి. పార్టీలకు అతీతంగా ఎంపీలంతా ఏకం కావాలి. సోమవారం నుంచి సమావేశాలు జరుగబోతున్న తరుణంలో తెలుగు రాష్ట్రాల ఎంపిలు తమ రాష్ట్రాల సమస్యలపై గళం విప్పాల్సి ఉంది.విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులు కుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫల మయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే కాలం గడుపుతున్నారు. కనీసం ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అయినా దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై సమగ్ర చర్చకు పట్టుబట్టాలి. అందుకు అనుగుణంగా వాతావరణం సృష్టించుకోవాలి.ఇంతకాల ఏదో ఒక విధంగా తప్పించుకుంటున్న తీరు ఇప్పుడు ఇక చెల్లబోదు. ఎన్నికల సీజన్‌లో ప్రజల ముందుకు వెళ్లబోతున్న తరుణంలో పార్లమెంటులో సమస్యలను చర్చించాల్సిన అవసరం ఉంది. ఇంతకాలం మొహం చాటేసినా చెల్లింది. ఇక చెల్లదన్న విషయం పాలక, విపక్ష పార్టీలు గుర్తించాలి. బిజెపి కూడా ఇంకెంతోకాలం మభ్యపుచ్చే మాటలతో ప్రజలను మోసగించలేదు. రాష్ట్ర విభజన ప్రక్రియపై కాంగ్రెస్‌ను విమర్శిస్తూ వచ్చిన మోడీ..సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పరువు తీయాలన్న లక్ష్యాన్ని ఎంచుకున్నరే తప్ప తెలుగు రాష్ట్రాల సమస్య లు మాత్రం పరిష్కారం కావడం లేదు. రాష్ట్ర విభజనను కాంగ్రెస్ ప్రజాస్వామిక పద్దతిలో చేయలేదన్న భావన ఉంటే.. సమస్యలను ఏ విధంగా పరిష్కరించారో..చెప్పుకునేందుకు మోడీకి, బిజెపికి కూడా ఏమీ లేదు. ఎందుకంటే ఎపికి ఒక్కటంటే ఒక్క ప్రయోజనం కూడా చేకూరలేదు. చర్చకు తావులేకుండా అహం కారంతో నాటి కాంగ్రెస్ వ్యవహరించిందని మోదీ వాదనగా ఉంది. విశాఖ ఉక్కు, బయ్యారం ఉక్కు, కడప ఉక్కులపై నిర్మొహమాటంగా తేల్చాలి. కృష్ణా జలాలలపైనా పంచాయితీ తేల్చాలి. గత తొమ్మిదన్నరేళ్లుగా అనేక సమస్యలు ఉన్నా వాటిని చర్చించడం లేదు. విభజన ప్రక్రియ ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పుట్టించింది. ఇది ఎవరూ కాదనలేని నిజం. ఇప్పటికీ నష్టం చేస్తున్నదని..ఎపి ప్రజలు వాపోతున్నదీ కూడా నిజమే. సానుభూతికన్నా సమస్యల పరిష్కారం ముఖ్యమన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. విభజన తరవాత ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు మానసికంగా స్థిరపడి పోయారు. ఎవరికి వారు బతుకుతున్నారు. ఈ స్థితిలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేలా కాకుండా ప్రధాని మోడీ సమస్యలను పరిష్కరించే పెద్దరికం తీసుకోవాలి. ఏ పనిచేసినా అది ఈ దేశ భవిష్యత్ కోసమే అని గుర్తించాలి. కేంద్రం విభజన హామీలను నెరవేర్చడం లేదన్న ఆగ్రహంతో ఉన్న ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. బిఆర్ఎస్ ఎంపిలు గళం విప్పుతారని పార్లమెంటరీ సమావేశంలో కెసిఆర్ తెలిపారు. ఎపిలో అధికార వైసిపి పట్టించుకోక పోయినా విపక్షాలు సమస్యలపై నిలదీస్తున్నారు.మోడీ తీరుపై తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మోడీపై విమర్శల దాడికి పూనుకున్నాయి. తిరుపతి పుణ్యక్షేత్రంలో మోదీ ఎన్నికల ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని ప్రమాణం చేసినా నెరవేర్చ లేదు. సరికాదా రకరకాల విన్యాసాలు చేశారు. కడప ఉక్కు సంగతి పక్కన పెడితే ఉన్న విశాఖ ఉక్కును తుక్కుగా అమ్మడానికి సిద్దం అయ్యారు. ఇది నిజంగానే ప్రజలకు ఆగ్రహం తెప్పించే విషయం. ఉద్యమం ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టడం ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బకొట్టడమే. అమరావతి ఉద్యమం సాగుతున్న వేళ వారికి కనీస స్వాంతన చేకూర్చే ప్రయత్నం చేయలేదు. ఆదానీ,అంబానీ లాంటి వారికి మాత్రమే మోదీ అండగా ఉంటున్నారన్న భావన ప్రజల్లో బాగా బలపడిపోయింది. పేదలను నిరుపేద లుగా మార్చేస్తున్నారన్న విమర్శలకు మీడియా ద్వారా బాగా ప్రాచుర్యం వస్తోంది. పలు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెట్టడం, వాటిని సక్రమంగా నిర్వహించలేక చేతులెత్తేయడం..నీరవ్ మోడీ, విజయ్ మాల్యా లాంటి వారిని దేశం దాటించడం వంటి వాటిపైనా ప్రజలకు అనుమానాలు ఉన్నాయి. ఇవన్నీ మోడీ నేతృత్వంలో జరిగినవే అన్న భావనా ఉంది. అయితే అనేక బిల్లులను మోడీ కూడా అలాగే చేశారు. పెరుగు తన్న నిత్యావసర ధరలు, పెట్రలో ధరలు, గ్యాస్ ధరలు, ఇంటి నిర్మాణ ధరలు.. జిఎస్టీ వాతలు వంటి వాటి ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నాయో అనుభవిస్తున్న ప్రజలకు మాత్రమే తెలుసు. పార్లమెంట్ సమావేశాల్లో వాటిగురించి ప్రస్తావించకుండా ఉండేందుకు బిజెపి ముఖ్యంగా మోడీ ఎన్నో ఎత్తుగడలు వేస్తున్నారన్న భావన ప్రజల్లో ప్రబలుతోంది. నిజానికి మోడీ వచ్చాక ఓ బృహత్తర భారతం ఆవిష్కృతం అవుతుందని అంతా భావించారు. ప్రధానంగా సామాన్యులు చాలా ఆశ పడ్డారు. కానీ జరిగింది అందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. అచ్చేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడుతున్నా.. మోడీ ఏనాడూ దానిపై చర్చించడంలేదు. పోరాటాలు చేస్తే తప్ప మోడీ దిగిరాదని ఉమ్మడి ఎపి ఎంపిలు కూడా గుర్తించాలి. తమ స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి. రాష్ట్ర బిజెపి నేతలు కూడా విమర్శలు, ఎదురుదాడి విధానాలు, అధికారమే లక్ష్యంగా పనిచేసే పద్దతిని వీడాలి. విభజన సమస్యలపై పార్టీలో అంతర్గతంగా చర్చజరగడం లేదు. అయినా ఈ దేశాన్ని ఉద్ధరించే మహానుభావుడన్న రీతిలో మోడీని సోషల్ మీడియా వేదికగా పొగడ్తలతో ముంచెత్తే ప్రచారంలో బిజెపి నేతలు పోటీపడుతున్నారు. దేశంలో అనేక భయాలు వెన్నాడుతున్నా వాటిని సవరించి ఆదుకుంటా మన్న ఒక్కమాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు మోడీ ప్రభుత్వం భరోసాగా లేదన్న విషయం అర్థం అవుతోంది.

# త్వరలోనే కేబినేట్ విస్తరణ

## కసరత్తు చేస్తున్న సిఎం రేవంత్ - మంత్రివర్గంలోకి కోదండరామ్ చేరిక ఖాయం

హైదరాబాద్,జనవరి27నాలుగు ఎమ్మెల్సీల ఎన్ఇనక ముగియడంతో ఇప్పుడు కేబినేట్ విస్తరణపై సర్వత్రా చర్చ మొదలయ్యింది. గవర్నర్ కోటాలో ఇద్దరు ఎంపికయ్యారు. ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు ఎన్నికలయ్యారు. దీనికితోడు కొన్ని మంత్రి పదవులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో ఈ నలుగురిలో ఇద్దరు మంత్రి పదవులకు అర్హులన్న విషయం చర్చ సాగుతోంది. ప్రధానంగా తెలంగాణ ఉద్యమకారుడు కోదండరామ్ ను తోణం కేబినేట్‌లోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఖాళీగా ఉన్న విద్యాశాఖను ఆయనకు అప్పగించే అవకాశం ఉంది. ఈ క్రమంలో తెలంగాణ నూతన విద్యా శాఖ మంత్రిగా ప్రొఫెసర్ కోదండరాం నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయనకు రేవంత్ సర్కార్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. ఈ క్రమంలో త్వరలోనే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఈ పదవి అప్పగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీనిపై కొద్ది రోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరెవరికి మంత్రి పదవులు కేటాయించాలనే దానిపైనా సీఎం సూచనల మేరకు కాంగ్రెస్ పెద్దలు దృష్టి సారించినట్లు సమాచారం. ప్రభుత్వ సిఫార్సుల మేరకు ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం , అమరుల్లా ఖాన్ ల నియామకానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర వేశారు. ఈ ఎమ్మెల్సీల కోసం అంతకు ముందు పలువురి పేర్లు పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీ, అలీ మస్కతి, జాఫర్ జావీద్, పేర్లు కూడా పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారు పదవిని కట్టబెట్టారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ రేసు నుంచి వైదొలిగారు. త్వరలోనే 54



కార్పొరేషన్లకు ఛైర్మన్లు నియమించనుంది

తెలంగాణ ప్రభుత్వం. పార్లమెంట్ ఎన్నికల నాటికి నామినేటేడ్ పదవుల భర్తీతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.తెలంగాణ ఉద్యమంలో అనేక వర్గాలను, సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రొఫెసర్ కోదండరాం ప్రధాన పాత్ర పోషించారు. తెలంగాణ వచ్చాక తెలంగాణ జన సమితిని స్థాపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. దీంతో కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని రేవంత్ రెడ్డి హామీనిచ్చారు.
టీఎస్పీఎస్సీ ఛైర్మన్ గా నియమిస్తారని వార్తలు వచ్చినప్పటికీ...మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని ఛైర్మన్ గా ఎంపిక చేసింది. కోదండరాంను మంత్రిని చేసి విద్యాశాఖను అప్పగిస్తే ప్రొఫెసర్ గా ఆయన అనుభవం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. మొత్తంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కోదండరామ్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఓయూ లేడీస్ హాస్టల్‌లో ఆగంతకుల దాడి

## విద్యార్థినుల ఆందోళనతో ఉద్రిక్తత - సర్దిచెప్పిన పోలీసులు...ఆందోళన విరమణ

హైదరాబాద్,జనవరి27
: ఉస్మానియా వర్శిటీ లేడీస్ హాస్టల్ లోకి శుక్రవారం రాత్రి ఆగంతకులు ప్రవేశించారని విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనతో వర్శిటీ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఓయూ రిజిస్ట్రార్ వచ్చి నచ్చచెప్పినా విద్యార్థినులు వినలేదు. వీసీ వచ్చే వరకూ ధర్నా విరమించబోమని స్పష్టం చేశారు. అయితే, వర్శిటీని సందర్శించిన నార్త్ జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని విద్యార్థినులకు నచ్చచెప్పారు. వసతులు కల్పిస్తామని, భద్రతా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించి ఆందోళన విరమించారు. ఈ క్రమంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి.ఉస్మానియా యూనివర్శిటీలోని లేడీస్ హాస్టల్‌లోకి శుక్రవారం రాత్రి ఇద్దరు ఆగంతకులు ప్రవేశించడం కలకలం రేపింది. ముగ్గురు దుండగులు గోడ దూకి హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించి.. విద్యార్థినులపై దాడికి ప్రయత్నించారు. అమ్మాయిలు అప్రమత్తం కావడంతో వాళ్లు తప్పించుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలోనే ఇద్దరు పరారు కాగా, మరో వ్యక్తి విద్యార్థినులకు దొరికిపోయాడు. అతన్ని పట్టుకొని చున్నీతో కట్టేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. వారు అక్కడికి చేరుకోవడంతో నిందితున్ని వారికి అప్పగించారు. ఈ ఘటనతో ఒక్కసారిగా విద్యార్థినుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. హాస్టల్లో రక్షణ కరవైందని, సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని విద్యార్థినులు నిరసనకు దిగారు. వెంటనే అక్కడికి చేరుకున్న ప్రిన్సిపాల్ స్టూడెంట్స్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయినా విద్యార్థినులు వినలేదు. హాస్టల్లో ఆగంతకులు చొరబడటంపై తమకు రక్షణ లేదంటూ భారీగా రోడ్డుపైకి వచ్చి ఆందోళనకు దిగారు. సీసీ టీవీలు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వీసీ వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో వర్శిటీ ప్రాంగణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థినులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. చివరకు డీసీపీ హామీతో విద్యార్థులు శాంతించి.. ఆందోళన విరమించారు.

# కామారెడ్డిలో రోడ్డు విస్తరణ పనులు

## సొంతింటిని కూల్చిన ఎమ్మెల్యే రమణారెడ్డి

కామారెడ్డి,జనవరి27తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిని ఓడించి సంచలనంగా మారిన బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ప్రజా సేవలోనూ తన మార్కు చూపిస్తున్నారు. తన గొప్ప మనసు చాటుకున్నారు. నియోజ వర్గంలో రోడ్డు విస్తరణ కోసం ఏకంగా తన సొంత ఇంటినే కూల్చేస్తున్నారు. దీంతో కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డిపై అంతటా ప్రశంసలు కురుస్తున్నాయి. కామారెడ్డిలో రోడ్డు ఇరుకుగా ఉండడంతో విస్తరించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సి ఉంటుంది. దీంతో ఎమ్మెల్యే ఇంటి నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పు కోసం అడ్డుగా ఉన్న నిర్మాణాలకు అధికారులు నోటీసులివ్వనున్నారు.

రోడ్డును విస్తరించడానికి అడ్డుగా ఉన్న వాటిలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నివాసం కూడా ఉంది. అలాగే రెండు సినిమా థియేటర్లు కూడా ఉన్నాయి. కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రమణారెడ్డి సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. కామారెడ్డి బరిలో నిలిచిన సీఎం అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిని ఓడించారు. బరిలో అగ్ర నేతలు ఉన్నప్పటికీ ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారం చేసిన రమణారెడ్డి చివరికి విజయాన్ని అందుకున్నారు. కాగా ఎన్నికల ప్రచారం సమయంలో తన సొంత డబ్బులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని రమణారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. నిజానికి రమణారెడ్డి గత కొన్నేళ్లుగా స్వచ్ఛంద సేవలో ప్రజలతో మమేకం అయ్యారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు పనులను చేపట్టారు. అందుకే ఆయనను కెసిఆర్, రేవంత్ రెడ్డిలు ఓడించలేక పోయింది.

# ప్రైవేట్ విద్యలో డొల్లతనం

## వేలల్లో ఫీజులు వసూలుకే మొగ్గు

హైదరాబాద్,జనవరి27 జిల్లాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో శిక్షణ, అనుభవం లేని ఉపాధ్యాయుల తోనే నెట్టుకొస్తున్నారని విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. కొన్ని పాఠశాలలు కేవలం పై మెరుగుల తో విద్యార్థులను ఆకట్టుకుంటున్నాయి. వేలల్లో ఫీజులు వసూలు చేసే ప్రైవేటు పాఠశాలల్లో కొన్నిటిలో మాత్రమే కనీస సామర్థ్యాలు కనిపించాయి. గురుకులాల ఏర్పాటుతో అక్కడ చదువుతున్న విద్యార్థులు ఇందులో చేరుతున్నారు. ఇక్కడ చేరిన విద్యార్థుల నైపుణ్యాలు పరిశీలించగా ఈ విషయాలు బయట పడుతున్నాయని పలువురు ఉపాధ్యాయులు వెల్లడించారు. ప్రైవేట్ పాటశాలల్లో విద్య మిధ్య అన్న నిజాన్ని అధికారులు గుర్తించారు.

చాలాచోట్ల బట్టీ విధానం తప్ప పిల్లలకు అవగమయ్యే రీతిలో బోధించడం లేదని గుర్తించారు. పలు ప్రైవేటు పాఠశాలల్లో గైడ్లు, పుస్తకాలపైనే ప్రధానంగా ఆధారపడుతున్నట్లు గుర్తించారు. తాజాగా గురుకులాలు మొదలయ్యాక అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లను ఇందులో చేర్చడానికి ఆసక్తి చూపుతున్నారు. దీనికితోడు పైసా ఖర్చు లేదన్న భావనలో తల్లిదండ్రులు ఉన్నారు. ఇదే సమయంలో పలుచోట్ల ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించినప్పుడు డొల్ల బయటపడుతోంది. ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నారే తప్ప విద్యార్థులకు అర్థమవుతుందో లేదో పట్టించుకోవటం లేదని తేలిపోయింది. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులే మెరుగైన సామర్థ్యాలు కనబరిచారు. కొన్ని పాఠశాలల్లో అక్షరాలను కూడా గుర్తించలేకపోయారు.

# పాతబస్తీలో ఘోర రోడ్డు ప్రమాదం

## రౌడీషీటర్ శ్రీకాంత్ సింగ్ దుర్మరణం

హైదరాబాద్,జనవరి27 పాతబస్తీ చదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం ఘోరా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కాచిగూడకు చెందిన రౌడీ షీటర్ శ్రీకాంత్ సింగ్ మృతి చెందాడు. సవేరా హోటల్ సమీపంలో ద్విచక్రవాహనంపై అతివేగంగా వచ్చి లారీని ఢీ కొట్టి.. లారీ చక్రాల కింద పడి శ్రీకాంత్ సింగ్ మృతి చెందాడు. సమాచారం అందుకుని సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. కాచిగూడ నివాసి శ్రీకాంత్ సింగ్ స్థానిక కాచిగూడ రౌడీ షీటర్.. ఇతనిపై సుల్తాన్ బజార్, లేక్ పోలీస్ స్టేషన్, చైతన్యపురి పీఎస్‌లలో కేసులు ఉన్నాయి. శ్రీకాంత్ ఒళ్ళంతా పచ్చ బొట్లు వేయించుకున్నాడు. ఇతనికి సోషల్ మీడియాలో, ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి ఫాలోవర్స్ ఉన్నారు.. రోడ్లపై బైక్ స్టంట్స్ చేస్తూ ఫాలోవర్స్‌ను పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే ఈరోజు లారీ చక్రాల కింద పడి చనిపోయాడు. మృతుని వద్ద నుంచి ఒక సెల్ ఫోన్, కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకొని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గాల్లో దీపంలా విద్యార్థినుల భద్రత

## ఓయూ లేడీస్ ఘటనపై కవిత విమర్శలు

హైదరాబాద్,జనవరి27 కాంగ్రెస్ పాలనలో విద్యార్థినిల భద్రత గాల్లో దీపంగా మాందనని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఇందుకు ఉస్మానియా పీజీ లేడీస్ హాస్టల్ ఘటనే నిదర్శన్నారు.శుక్రవారం రాత్రి సమయంలో ఉస్మానియా యూనివర్శిటీలోని లేడీస్ హాస్టల్ లోకి ప్రవేశించిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తుల్లో ఒకరిని విద్యార్థినులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై శనివారం ఉదయం విద్యార్థులు ఆందోళన చేపట్టారు. దీనిపై ఎక్స్ వేదికగా కవిత స్పందించారు.మొన్న ఓయూ పరిధిలోని అమ్మాయిల వసతి గృహాల వద్ద ఆగంతకుల అల్లర్లు మితిమీరుతున్నాయని వార్తలు వచ్చినా.. ప్రభుత్వం మేల్కోలేదని ఆమె మండిపడ్డారు.
ఫలితంగా ఆగంతకులు రెచ్చిపోయి నిన్న సికింద్రాబాద్ అమ్మాయిల వసతి గృహంలోకి చొరబడ్డారు...
అమ్మాయిలు అప్రమత్తంగా ఉండి ఒకరిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు..వారి ధైర్య సాహసాలను అభినందిస్తున్నానన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నానని డీజీపీకి ట్యాగ్ చేశారు.

# నేతల ఆక్రమణలో చెరువు శిఖాలు

హైదరాబాద్,జనవరి27 హైదరాబాద్ నగరంతో పాటు శివారుల్లో చెరువుల ఆక్రమణకు గురికావడం, కోర్టు కేసుల్లో ఉండడం వల్ల వాటి అభివృద్ధికి ఆటంకంగా మారింది. రియల్టరల దందాలకు చెరువులు మాయం అయ్యాయి. అనేక చెరువుల ఉనికి లేకుండా పోయింది. నగర చుట్టుపక్క ప్రాంతాలు అభివృద్ది చెందడంతో చెరువులను మింగుతున్నారు. శిఖం భూములు మొత్తం ఇప్పుడు అపార్ట్‌మెంట్లుగా, విల్లాలుగా మారాయి. గతంలో వర్షాలకు ఈ విల్లాలలు నీట మునిగిన సంగతి తెలిసిందే. దీనికితోడు స్థానిక నేతలు కబ్జాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అధికార పార్టీ నేతలపై ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మెల్యేలు, వారి అనుచరుల కబ్జాలపై ఫిర్యాదు చేసినా గత ప్రభుత్వంలో పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇలా ప్రతినయోజకవర్గంలోనూ ఆరోపణలు ఉన్నాయి. సమారు 12 చెరువుల హద్దులు గుర్తించే విషయంలో కొందరు అభ్యంతరం తెలుపుతూ కోర్టులను ఆశ్రయించారు. కొన్ని చోట్ల ప్రభుత్వ సంస్థలు కూడా అడ్డు తగులుతండటం గమనార్హం.నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో గుర్తించిన చెరువుల సుందరీకరణ పనులు జీహెచ్ఎంసీకి అప్పగించిన అనేక సమస్యలతో అవి ముందుకు సాగలేదు. అనుకున్నట్లుగా సుందరంగా తీర్చిదిద్దితే అనేక కాలనీలకు చెందిన ప్రజలకు ఆహ్లాద వాతావరణం ఏర్పడేది. పిల్లలు సాయంత్రంవేళ ఆడుకునేందుకు అవకాశం చిక్కేది. అయితే ఈ అవకాశం నగరవాసులకు దక్కడంలేదు. చెరువుల్ని సుందరంగా తీర్చిదిద్దే పనులు పూర్తి కావాల్సి ఉండగా అనేక చోట్ల పనులు నత్తలతో పోటీ పడుతున్నాయి. చెరువులకు సంబంధించి నిధుల కొరత కూడా కారణమవుతోందని తెలిసింది.

ధనుష్




# గజిబిజి గందరగోళంగా కెప్టెన్ మిల్లర్

తమిళ సినిమా 'కెప్టెన్ మిల్లర్' అదే పేరుతో తెలుగులోకి డబ్బింగ్ చేసి విడుదల చేశారు. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమా తమిళంలో సంక్రాంతికి అంటే జనవరి 12న విడుదల చేశారు. అక్కడ ఈ సినిమాకి మిశ్రమ స్పందన వచ్చింది. ఇది ఒక పీరియడ్ డ్రామా, బ్రిటిష్ వారు భారతదేశాన్ని పాలిస్తున్న రోజులనాటి కథ. ఈ సినిమాలో కన్నడ నటుడు శివరాజ్ కుమార్, తెలుగు నటుడు సందీప్ కిషన్ ప్రత్యేక పాత్రల్లో కనపడతారు. ఈ సినిమాకి కథతో పాటు దర్శకత్వం కూడా అరుణ్ మతీశ్వరన్ చేశారు. ధనుష్ కెరీర్ లో ఈ సినిమా బ్జడెట్ ఎక్కువ పెట్టిన తీసినది. ఈ కథ బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశాన్ని పాలిస్తున్న రోజుల్లో, సంస్థానాలు, రాచరికాలు కూడా వున్న ప్రదేశంలో, సుమారు 1930లో జరిగే కథ. అగ్నీశ్వర (ధనుష్) ఒక గ్రామంలో తన తల్లితో ఉంటూ ఉంటాడు, కానీ అతనికి, అతని సహచరులకు ఆ గ్రామంలో కుల వివక్ష కారణంగా గుడిలోకి అడుగుపెట్టనీయరు. కనీసం గౌరవం సంపాదించాలంటే సైన్యంలో చేరితే వస్తుంది అని బ్రిటిష్ సైన్యంలో చేరతాడు.

# 250 కోట్ల కోట్ల క్లబ్‌లో హనుమాన్

టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'హనుమాన్' భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఇండియన్ తొలి ఒరిజినల్ సూపర్‌హీరో మూవీగా ఈ చిత్రం రాగా తేజ సజ్జా, అమృత అయ్యర్ ప్రధాన పాత్రల్లో నటించారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే పాజిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది. తాజాగా ఈ చిత్రం 17 రోజుల్లో వరల్డ్ వైడ్‌గా రూ.250 కోట్ల మార్కును అందుకుంది. ఇక రానున్న రెండు రోజులు వీకెండ్ రావడంతో ఈ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉంది.




# కంగువలో విలన్ పాత్ర పోస్టర్ విడుదల

ప్రస్తుతం చాలావరకు హీరోలు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్‌పై ఫోకస్ పెడుతున్నారు. పైగా ఈ ప్రాజెక్ట్స్ తెరకెక్కించే క్రమంలో బ్జడెట్ విషయంలో కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ అవ్వడం లేదు. అలాంటి హీరోల్లో సూర్య కూడా ఒకరు. ప్రస్తుతం సూర్య 'కంగువ' అనే పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో నటిస్తున్నాడు. ఇప్పటివరకు 'కంగువ' నుంచి విడుదలయిన ప్రతీ గ్లింప్స్, పోస్టర్స్.. సినిమాపై ఆసక్తిని మరింతగా పెంచేశాయి. ఇందులో సూర్య.. మునుపెన్నడూ కనిపించని అవతారంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇక ఈ సినిమాలో విలన్ ఎవరో తాజాగా రివీల్ చేశారు మేకర్స్. శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కంగువ'లో టైటిల్ రోల్ ప్లే చేస్తున్నాడు సూర్య. ఇక తనను ఢీ కొట్టే విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ నటిస్తున్నట్టు మేకర్స్ తాజాగా రివీల్ చేశారు. జనవరి 27న బాబీ డియోల్ పుట్టినరోజు కావడంతో 'కంగువ'లో విలన్ తానే అని చెప్తూ ఒక స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో బాబీ.. ఉధిరన్ అనే పాత్రలో నటిస్తున్నట్టు తెలుస్తోంది. హీరో సూర్య కూడా బాబీ డియోల్‌కు బర్త్ డే విషెస్ చెప్తూ.. ఈ పోస్టర్‌ను తన సోషల్ మీడియాలో షేర్ చేశాడు. 'హ్యాపీ బర్త్ డే బాబీ డియోల్ బ్రదర్. మీ ఫ్రెండ్‌షిప్‌కు థాంక్యూ. కంగువలో గొప్ప ఉధిరన్‌లాగా కనిపించడం కోసం మీ ట్రాన్స్ఫార్మేషన్ అదిరిపోయింది. ప్రేక్షకులందరూ ఆయన కోసం ఎదురుచూడండి' అనే క్యాప్షన్‌తో లుక్‌ను ట్వీట్ చేశాడు సూర్య.

# సీఎం రేవంత్‌తో దగ్గుబాటు సోదరుల భేటీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దగ్గుబాటి సోదరులు సురేష్ బాబు, వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఉదయం రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్న వెంకటేష్, సురేష్ బాబులు రేవంత్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి



తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయనకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కాసేపు ముచ్చటించారు. కాగా ప్రస్తుతం ఇందుకు ఫొటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# సూర్యతో విడాకులు అంతా తూచ్

పిల్లల చదువు కోసమే ముంబైకి వచ్చా
పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన నటి జ్యోతిక

కోలీవుడ్ స్టార్ జంట సూర్య, జ్యోతికలు విడాకులు తీసుకోనున్నట్లు గత కొన్నాళ్లుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా జ్యోతిక కుటుంబానికి దూరంగా ఉంటూ ముంబైలో ఉంటున్నారు.

కుటుంబంలో గొడవలు ఉన్నా పిల్లల చదువుల కోసమే ముంబైకి షిఫ్ట్ అయినట్లు జ్యోతిక క్లారిటీ ఇచ్చారు. అయితే వీరిమధ్య గొడవలు తారాస్థాయికి చేరుకున్నాయని సూర్య, జ్యోతికలు విడాకులు తీసుకుంటున్నారని వార్తలు ఒక్కదాని వెంట మరొకటి వస్తూనే ఉన్నాయి. కుటుంబ కలహాలతోనే వీరు ముంబైలో ఉంటున్నారన్న వార్తలు మాత్రం హల్చల్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ వార్తలపై జ్యోతిక మొదటిసారిగా స్పందించారు. నాకు సూర్యకు మధ్య ఎలాంటి గొడవలు లేవు. పిల్లల చదువుతో పాటు తను బాలీవుడ్ సినిమాలకు కమిట్ అవ్వడం..

నా తల్లిదండ్రుల ఆరోగ్యం బాగోలేకపోవడం వంటి కారణాలతో తాను ముంబైకు షిఫ్ట్ అయినట్లు చెప్పుకొచ్చారు జ్యోతిక. సూర్య చాలా మంచి వ్యక్తి అని.. మా ఇద్దరికీ విడాకులు తీసుకునే ఆలోచన లేదని చెప్పింది. పిల్లల చదువులు పూర్తవ్వగానే తాము చెన్నై తిరిగి వస్తామని జ్యోతిక వెల్లడించింది.

# సంఘీ అంటూ రజనీకాంత్‌పై విమర్శలు

ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్న కూతురు ఐశ్వర్య

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఐశ్వర్య రజినీకాంత్ డైరెక్ట్ చేస్తున్న లాల్‌సలామ్ . విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ఐశ్వర్య రజినీకాంత్ ప్రమోషన్స్ వేగం పెంచింది. రిపబ్లిక్ డే కానుకగా ఈ సినిమా ఆడియో లాంఛ్ ఈవెంట్ చెన్నైలో గ్రాండ్‌గా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌లో ఐశ్వర్య మాట్లాడుతూ.. రజినీకాంత్ పై వస్తున్న ట్రోల్స్‌పై తాజాగా స్పందించింది. సోషల్‌మీడియాలో మా నాన్న 'సంఘీ' అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నిజానికి సోషల్‌మీడియాకు నేను చాలా దూరంగా ఉంటా.. ఆన్‌లైన్ నెగెటివిటీ గురించి నా టీమ్ తరచూ చెబుతుంటుంది. అలాగే నాన్నగారి పై వస్తున్న నెగటివిటీ గురించి కూడా నా టీమ్ ద్వారా తెలుసుకున్నాను. మేమూ మనుషులమే. మాకూ భావోద్వేగాలు ఉంటాయి. ఈ మధ్యకాలంలో నా తండ్రిని 'సంఘీ' (హిందుత్వ ఐడియాలజీని ఫాలో అయ్యేవారు) అంటూ విమర్శలు చేస్తున్నారు. అయితే 'సంఘీ' అంటే మొదట్లో నాకు కూడా తెలిదు. కానీ తర్వాత దానికి అర్థం తెలుసుకున్నా. ఒక రాజకీయ పార్టీ(బీజేపీ)కి మద్దతు ఇచ్చేవారిని 'సంఘీ' అని పిలుస్తారని తర్వాత తెలుసుకున్నాను. రజనీకాంత్ సంఘీ కాదు. నాన్న అలాంటి వారే అయితే లాల్ సలామ్ చిత్రంలో మొయినుద్దీన్ భాయ్ పాత్రలో నటించే వారే కాదు. దయచేసి ఇలాంటివి ఆపండి అంటూ ఐశ్వర్య చెప్పింది. అయితే కూతురు మాటలు విన్న రజనీకాంత్ అక్కడే కన్నీళ్లు పెట్టుకున్నారు.

